# ఫుట్ పాత్ సోషలిజం



రచన: శ్రీ బెహరా ఉమామహేశ్వరరావు

ట్రైను హైదరాబాద్ చేరింది. సూట్ కేసు తీసుకొని ట్రైన్ దిగాడు సుధీర్. స్టేషన్ నుండి బయటకు వచ్చాడు. ఆటోలో ఇంటర్వ్యూ హాలుకు బయలుదేరాడు. త్వరగా చేరుకున్నాడు. గోడపై నోటీసుబోర్డు యుంది. కొందరు నోటీసుబోర్డు చూడడం సుధీర్‌కు కనిపించింది. సుధీర్ కూడా నోటీసుబోర్డువద్దకు వెళ్ళాడు. ఇంటర్‌వ్యూకు వచ్చే కేండిడేట్స్ ఎక్కువ కావడంచేత టైమ్‌టేబుల్ ఏర్పాటు చేశారు. అందులో తనపేరు మూడవరోజున ఉంది. మధ్యాహ్నం మూడుగంటలు అనికూడా ఉంది. అది చూచిన సుధీర్ ఉలిక్కిపడ్డాడు. ఇలాగని ముందు తెలిస్తే మరి రెండురోజులతరువాత వచ్చేవాడు. మరి తాను తెచ్చిన ఉత్తరాయణము జ్ఞాపకం వచ్చింది. వెంటనే ప్యూన్‌ద్వారా నెమ్మదిగా అనుకున్న మనిషికి పరిచయం చేసుకున్నాడు. సుధీర్ తాను తెచ్చిన ఉత్తరాయణం (అంటే రికమెండేషన్ లెటరు) చూపించాడు. 'సరే, ప్రయత్నిద్దాం. మీరు వెళ్ళండి. ఇంటర్‌వ్యూ అయినతరువాత చూద్దాం' అన్నాడు.

ఆ మాటలువిన్న సుధీర్‌కు నమ్మకం సన్నగిల్లింది. కాని తాను తప్పక ఇంటర్‌వ్యూలో సెలెక్టు కాగలననే నమ్మకం, ఆశమాత్రం మనసులో మిగిలిఉంది. హైదరాబాద్‌లో ఇంటర్‌వ్యూ టైమ్‌వరకు ఉండక తప్పలేదు. ఇలా అని ముందేతెలిస్తే ఎవరైనా ఫ్రెండ్స్ అడ్రస్‌లైనా తెచ్చుకొనేవాడు. జేబులో అంతంతమాత్రమే డబ్బు లున్నాయి. వాటితోనే మూడురోజులు అడ్జెస్టు కావలసి ఉంది. దగ్గరలో ఉన్న లాడ్జిలో సింగల్‌రూమ్ తీసికొన్నాడు సుధీర్.

రూంలో క్షణం ఒక యుగంలా గడుస్తుంది. సినీమాలకు కాదు, కనీసం ఏవైనా చూద్దాం అన్నా జేబులో డబ్బుల్లేవు. అందుచేత రూంలోనే టైమ్ గడిపాడు. తాను పడిన కష్టాలన్నీ ఒక పీడకలగా భావించాడు. గడచినదంతా తలచుకొని బాధపడ్డాడు. కొంతసేపు తన చదువుల కోసం పడినశ్రమ అంతా ఒక ఎత్తు. మరి తాను సుఖపడబోయేకాలాన్ని మరో ఎత్తుగా ఊహించుకొన్నాడు. తాను రూమ్‌లోని మంచంమీదపడుకొని భవిష్యత్తును తీయగా ఊహించుకుంటున్నాడు. రోజుకు ఓపూట కడుపునింపుకొని నీరసాన్ని కూడా లెక్కచేయలేదు. ప్రతిక్షణం తాను అందుకోబోయే ఆర్డరు, ఉద్యోగంగురించే ఆలోచిస్తూ గడిపాడు. తాను తెచ్చిన జనరల్ నాలెడ్జి బుక్స్ ఒకటికి పదసార్లు చదివాడు. ఇంటర్‌వ్యూలో ఏ ప్రశ్నలు వేసినా సమాధానం చెప్పగలననుకున్నాడు.

మూడోరోజు రెండున్నరగంటలకే ఇంటర్‌వ్యూకి బయలుదేరాడు. హాలంతా రద్దీగా ఉంది. మూడుగంటలు అయేసరికి అందరూ వరసగా బెంచీలమీద కూర్చున్నారు. ప్యూన్ పేరుపెట్టి పిలిచేసరికి ఒక్కొక్క రూంలోకి వెళ్ళి వస్తున్నారు. ఆ వాతావరణం చూసేసరికి తాను సెలెక్టు కాగలనన్న నమ్మకం తగ్గింది సుధీర్‌కి. తనకంటె విద్యాధికులుకూడా కనిపించారు సుధీర్‌కి. విద్యాధికుడువనే నమ్మకంచేత, ఇంతవరకు సెలెక్టు అవుతాననే ఆశ ఉండేది. మరి అందరినీ చూసినతరువాత నిరాశే మిగిలింది.

సాయంత్రం ఆరుగంటలు అయింది. సుధీర్‌కికూడా ఇంటర్‌వ్యూ చేశారు. మరి మిగిలింది కన్నీళ్ళే. తాను ఊహించింది ఒకటైతే జరిగింది ఒకటి. ఉత్తరాయణం, దక్షిణాయణంలోకూడా ఒకరికిమించి ఒకరు ఉండటంవల్ల సుధీర్ అంచనాలు తారుమారు అయ్యాయి. చేతిలో సూట్‌కేసుతో రోడ్డున పడ్డాడు. గతంకూడా తలచుకొని బాధపడసాగాడు. ఉన్న మడిచెక్కలు చదువులకే అయిపోయాయి. తల్లి తండ్రి పోయారు తనపై ఆశ పెట్టుకునేవారు. నా అన్నవారు తన గ్రామంలో ఎవరూ లేరు. ఉన్న ఇల్లు ఇంటర్వ్యూలకు కొదువపెట్టబడింది. ఇంకా అప్పులు మిగిలి ఉన్నాయి.

* * *

హైదరాబాద్ వీధులలో పడ్డాడు. కన్నీళ్ళు, దుఃఖం భరించలేక గుండె బరువెక్కింది. నా అన్నవాళ్ళు ఎవరూ లేరు. ఏ ఉద్యోగం చేయాలో తట్టడంలేదు. తనగ్రామం వెళ్ళాలంటే జేబులో చిల్లిగవ్వ లేదు. ముఖంలో నీరసం,

## 'ఎస్' బీడీల ఎగుమతి




కెనడా, స్విడ్జర్‌లాండ్, ఆస్ట్రేలియా, అమెరికా మున్నగు అనేక దేశాలకు మెస్సర్స్. ఎ. హబీబీర్ రహమాన్ అండ్ సన్సు గుడియాత్తంవారు ఉత్పత్తి చేయు 'ఎస్' బీడీలు ఎగుమతి అవుతున్నాయి. అంతేకాదు. అనేక ఇంటర్నేషనల్ ఫైర్సులో వీటిని ప్రదర్శనమునకు పెట్టారు. జర్మనీ (లిప్‌జిగ్ ఫైర్) స్వీడన్, బెల్జియం, సింగపూర్ మున్నగు దేశాలలోనే కాక, అనేక ఆఫ్రికన్ దేశాలలోని ప్రదర్శనాలలో కూడా వీటిని ప్రవేశపెట్టారు. 'ఎస్' బీడీలకు వారు తయారుచేసిన 20 శాత్రీలు గల సిగరెట్ పెట్టెవంటి పాకెట్లో కొత్త రూపు, అందచందాలు కూడా ఏర్పడ్డాయి.

అద్యంతన భవిష్యత్తులో అమెరికా, యూరోపు ఖండాలలో నాగరిక ప్రజలలో సైతం అభిమానులను పెంచుకొని 'ఎస్' బీడి సుస్థిరమైన స్థానం ఆక్రమించగలదను నమ్మిక ఏర్పడ్డది ప్రాచ్య ప్రాశ్చాత్య దేశాలలో లభించిన విశేష ప్రోత్సాహం దానిని దృఢపరుస్తున్నది.


మరి ఒళ్ళంతా నిస్పత్తువతో నిండి పోయింది సుధీర్‌కి. లేనిబలం తెచ్చుకొని అలా నడుస్తున్నాడు. వచ్చే పోయే వాళ్ళనుకూడా దృష్టిలో పెట్టుకోలెదు. జేబురుమాలుమాత్రం కన్నీళ్ళతో తడిసిపోయింది. ఇంకా ఏకాకిగా ఎలా జీవించడం అన్నదే ఆలోచన. తల మునకలుచేసుకొని ప్రతీ విషయం ఆలోచిస్తున్నాడు, కొంతసేపు చచ్చిపోవాలనిపించేది. చచ్చి, సాధించేది ఏముంది? అని మనసు ఘోషించేది. రాత్రి పదిగంటలు దాటింది. హుస్సేన్ సాగర్ ప్రాంతం చేరుకున్నాడు. ఆ ప్రాంతంలో కొంతమంది బెగ్గర్స్ చోటు చేసుకోవడం గమనించాడు సుధీర్. ఇంకా నడిచేందుకు శక్తి, ఓపిక లేదు. రాత్రి అక్కడే గడపాలని అనుకున్నాడు. కొంత శుభ్రం చేసి ఉన్న ప్రాంతం చూశాడు. ఇలాంటి స్థలంలో గడపవలసి వస్తుందని కలలోకూడా ఊహించలేదు. అలా అడుగు ముందుకు వేశాడు సుధీర్.

'ఎవరు? నువ్వు!....' అని చెవులు రింగుమనేటట్టు వెనుకనుండి వినిపించింది.

సుధీర్ వెనుతిరిగి చూశాడు. ఓ అయిదుగురు కనిపించారు. వారిలో ఓ ఇద్దరు యువకులుకూడా ఉన్నారు, వారిని చూస్తే హానరరీ బెగ్గర్స్ అనుకున్నాడు. వాళ్ళు తనని ఎవరు అని అడిగేసరికి ఎక్కడలేని గర్వం, అహంకారం, నవ్వు ముంచుకువచ్చాయి .

'హహ!— అహహ!.... అహహ!.... నేను.... నేను....ఎవరా?' అన్నాడు సుధీర్ గట్టిగా నవ్వుతూ.

'ఆ! అవును నిన్నే! పిచ్చివాడిలా నవ్వుతా వెందుకు?' అని వారిలో ఓ వయసుదాటిన మనిషి అడిగాడు.

వాడ్నిచూసి సుధీర్, 'అయితే నువ్వెవరు?' అని గంభీరంగా లేనిశక్తి తెచ్చుకుంటూ అన్నాడు.

'ముందు నువ్వెవ్వరో చెప్పకుండా అడుగు ముందుకు వేస్తే కాళ్ళు విరిచేస్తాం!' అన్నాడు.

సుధీర్ దర్పంతో సగర్వంగా 'ఐ యామ్ ది గ్రేట్.... ఎం. ఏ.' అని చెప్పబోతుండగా—

'పి. హెచ్. డి.' అని అందుకుని పూర్తిచేశాడు.

సుధీర్‌కు ఎక్కడలేని ఆశ్చర్యం ముంచుకు వచ్చింది. 'మరి మీకు ఎలా తెలుసు' అని అడిగాడు.

'ఇక్కడకు వచ్చేవాళ్ళ జాతకాలు మాకు తెలుసు' అన్నాడు.

ఎదురుగాఉన్న ఆ యువకుని చూసి, 'అయితే మీరెవరు?' అని అడిగాడు సుధీర్.

'నేనా!....' అని ఆ యువకుడు చెప్పబోతుండగా ప్రక్కనున్న ముసలాయన అందుకుని. 'ఆగు. నేను చెప్తా మరి. మేం ఎవరెవరో పరిచయం చేస్తాం' అన్నాడు.

తరువాత 'నా పేరు సుందరం. ఆ కనిపించే యువకుడు' అని చెప్పబోతుండగా.

'ది గ్రేట్ బ్లడీ బెగ్గర్' అన్నాడు హేళనగా సుధీర్.

'నోర్మూయ్, బ్లడీ రోగ్. ఆయనెవరో తెలిస్తే మూర్ఛపోతావ్!' వింతగా చెప్పాడు సుందరం.

'అయితే అతను అంత గొప్పవాడా!' అన్నాడు ఆశ్చర్యంతో సుధీర్.

'అవును. అతడు ది గ్రేట్ మొగల్ ఎంపరర్ మొగల్ సింహాసన వారసుడు' అన్నాడు సుందరం.

ఆ మాటలువిని సుధీర్ ఆశ్చర్యంతో 'మరి ఈమధ్య న్యూస్‌పేపర్లో మొగల్ సింహాసన వారసుడు, కడపటి వాడు కలకత్తా స్లమ్స్ ఏరియాలో చనిపోయినట్టు చదివాను' అన్నాడు.

'అవును. న్యూస్ పేపర్లవారికి, ప్రభుత్వంవారికి అంత వరకే తెలుసును.'

అయితే ఇతనెవరు?' ఆశ్చర్యంగా అడిగాడు సుధీర్.

'కలకత్తా స్లమ్స్‌లో చనిపోయినది ఇతని తండ్రి,' అని చెప్పాడు సుందరం.


ఆమాటలు చెప్తున్నంతసేపు ఆ యువకుడు మీసాలు మెలివేస్తుండడం గమనించాడు సుధీర్. మరి సుందరం వైపుచూసి 'మరి మీరెవరు?' అడిగాడు.

'నేనా!' అని చెప్పబోయాడు సుందరం. ఇంతలో మొగల్ వారసుడైన యువకుడు అందుకొని, 'నేను చెప్తాను వినుభాయి' అన్నాడు.

'ఇతడు లక్ష్మణ్, చిత్రాలుతీసి నష్టపోయాడు. నమ్మిన వాళ్ళు మోసంచేయగా, చివరికి....' అని చెప్పాడు ఆ యువకుడు.

ఆ మాటలువిన్న సుధీర్‌కు జాలి వేసింది. తరువాత మూడోవ్యక్తి ఎవరా? అన్నట్టు చూశాడు.

సుందరం అతడ్ని పరిచయంచేస్తూ, 'ఇతడిపేరు ఏడుకొండలు.'

Metropolitan

Wet Grinders

SIZE—

1- LITRE

TO

20- LITRES

Manufacturers

Phone: 32396

**Metropolitan Industries**

72, SASTRY ROAD : : COIMBATORE - 641 009.

వెంటనే సుధీర్ 'నమస్కారమండీ' అని రెండుచేతులతో నమస్కారం చేశాడు.

ప్రతి నమస్కారము చేస్తూ, 'నాపేరు ఏడుకొండలు ఏడుసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేశాను. ఆ వున్న ఆస్తంతా పోయింది, ఎమ్మెల్యే కాలేదు, సరికదా మోసం, తరువాత మెంటల్ ఆస్పత్రి, ఆతరువాత ఇది....' అని ముక్తసరిగా, దీనంగా తననుగురించి పరిచయం చేసుకొన్నాడు. తరువాత నాలుగవది ఎవరా అన్నట్లు చూశాడు సుధీర్. అతడికి పెద్దవయసు లేకపోయినా మాసినగెడ్డం, చింకిబట్టలు. ఆర్థికంగా ఉన్నాడు. అతడు సుధీర్‌నుచూసి, 'డియర్ ఫ్రండ్ అభ్యంతరం లేదు కదా!' అన్నాడు.

'నో, నో!' అటువంటిదేం లేదు' అన్నాడు సుధీర్.

తనను పరిచయం చేసుకుంటూ, 'డియర్ ఫ్రెండ్, నాపేరు 'పానకాలు' నేను భుజంగంగారి పర్సనల్ అసిస్టెంటుని. ఐ. మీన్ పి. ఎ. భుజంగం భార్య ఒకసారి డ్రైవ్ చేస్తుండి ఏక్సిడెంటు చేసింది. ఆ కార్లో నేను ఉన్నాను, ఆనేరం నామీద వేసుకోవలసివచ్చింది. అనుకోని పరిస్థితులతో జైలుకు వెళ్ళాను. పెళ్ళాం, పిల్లలు ఆకలితో అలమటించి కృంగి, కృశించిపోయారు. నా అన్నవాళ్ళు కాలగర్భంలో కలిసిపోయారు. తరువాత నా బ్రతుకు....' అంటూ బావురుమని ఏడ్చాడు. సుధీర్‌కూడా దుఃఖం పట్టలేక, 'సరే జరిగిందేదో జరిగిపోయింది' బొంగురు గొంతుకతో అన్నాడు.

మరి అయిదవవ్యక్తివైపు చూశాడు. మాసినగడ్డం. చింపిరి జుత్తులు, పిచ్చిమొగం, గళ్ళసంచిమెడతో, గళ్ళ షర్టుతో టక్ వేసుకున్నాడు. యువకుడే. అతనిని ఓ ఐదు నిమిషాలు చూసి, 'మీ రెవరు?' అడిగాడు సుధీర్.

అతడు చిన్న నవ్వునవ్వి, 'మిత్రమా, నాపేరు సురేష్. మీలాగే ఇంటర్వ్యూకి వచ్చాను. మీతరువాత నెంబర్ నాదే. మీవెనుక కూర్చున్నది నేనే' అన్నాడు.

'ఈజిట్!' ఆశ్చర్యంగా అన్నాడు సుధీర్.

'యస్, నేను ఎమ్మెస్సీ. పిహెచ్. డీవి' సంచిలో సర్టిఫికేట్లు తీసి చూపించాడు.

అవి చూసిన సుధీర్‌కి కళ్ళు తిరిగాయి.

సురేశ్ హేండ్ కర్చీఫ్‌తో కళ్ళు తుడుచుకొని బొంగురు గొంతుకతో 'ఉన్న ఆస్తంతా చదువులకు తరగ్గొట్టి ఉద్యోగం లేక, తిన తిండి లేక, నిలువ నీడలేక, తల్లి తండ్రులని పోగొట్టుకున్న పాపాత్ముడ్ని' అన్నాడు భోరుమంటూ.

'మరి వచ్చిన ఇంటర్వ్యూలకు వెళ్ళి అప్పులపాలై చివరికి__' అని ముగించాడు.

సుధీర్‌కికూడా దుఃఖం ముంచుకు వచ్చింది. 'మిత్రమా, నేను నీలాంటివాడ్నే. మిమ్మల్నందరినీ చూసినతరువాత ఇపుడు నాకు బ్రతకాలని ఆశ కల్గింది. మీలోని ఆప్యాయత, ఆదరణ ఎంతో ఆనందాన్ని కలిగించింది. నాగుండెల్లో భారం అంతా తొలగిపోయింది. ఈదేశంలో కనీసం ఇక్కడైనా సోషలిజం ఉన్నందుకు నాకు మహదానందముగాయుంది. మీలో ఒకడ్నిగా నన్ను చూసుకోండి. మీతో పాటు కలో, గంజో త్రాగి బతుకుతాను. నాకు మీతోపాటు చోటు ఇవ్వండి' అని గంభీరంగా, ఆప్యాయతగా తన ఉపన్యాసం ముగించాడు. అందరు మిత్రుడ్ని ఆలింగనం చేసుకున్నారు.

మా ప్రత్యేక తయారింపులు::

- 100% ఫైన్
- పాయల్ ఫైన్
- జిప్పీ ఫైన్
- మైసన్ ఫైన్
- రాకెట్ ఇంటర్ లాక్

Phone: 22016

R. K. S. Knittings

43, Cauvery St, TIRUPUR - 638 602.

Regd. No. 342215